ఓం

జానపద గేయాలు

సేకరణ:

‘ఏల్లోరా’

వే క ర ణ

• ఎల్లోరా •

DONATED TO
TTD CENTRAL LIBRARY

ప్రచురణ సం. 122
ప్రథమ ముద్రణ జూన్ 1955

వెల: 1—8—0

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు,
విజయవాడ-2

నాచే సేకరింపబడి, సమర్పించబడిన

జానపద గేయాలను

విశాలాంధ్ర మహాజనులకు

రేడియో ప్రసారాలద్వారా వినిపించి,

జానపద కృషికి ఎంతో దోహద మిచ్చిన

ఆలిండియా రేడియో

మద్రాసుకేంద్రం వారికి

అంకితం

జానపద సాహిత్య-కళాఖండాలను అందించిన

అజ్ఞాత కవులకు

తెలుగు జనపదాల సహజ సౌందర్యాన్ని చూస్తుంటే - వచ్చే, పోయే పడవలతో నిండిన కాలువలు - ఎదిగి, పండి, పిలిచి పలుకరించే పచ్చని వరిచేలు - ఏటినుంచి నీటి కడవలతో - ఒయ్యారపు నడకల సింగారాలతో, కి[illegible]చలాడుతూ, పాడుకుంటూ పోయే పల్లెపడుచులు - ఏటిగట్లమీద దూడలనుకాస్తూ, గొంతెత్తిపాడుతూ తిరిగే పయిల కుర్రవాళ్ళ ఆటలు, పాటలు - చూస్తూ వింటూ, పోతూంటే - సంగీతం రానివాడైనా - సంగీతం అంటేనే తెలియని వాడైనా - ఆ ప్రకృతి రామణీయకానికి - ఆ జానపదుల జిగేలు మనే సౌందర్యానికి - తన్మయుడై, అందులో లీనమైపోయి - తాను కూడా కూనిరాగాలు తీస్తాడు !

జానపదజీవిత మధుర ప్రతిబింబాలనతగిన జానపద గేయాల'ను సేకరించాలనే జిజ్ఞాస నాలోకూడాకలిగింది !

అందుకుతోడు మా అమ్మ ప్రతిదినం తెలతెలవారుతుండ గానే మేల్కొని, 'మేల్కొల్పులు', 'గుమ్మడేడే గోపిదేవీ', 'శ్రీ కృష్ణలీలలూ' - చక్కని వరుసలలో పాడుతూంటే, నేను వినడం జరిగేది. వాటి యింపు సొంపులకు పొంగి ఏ పవిత్రలోకంలోనో విహరిస్తూన్నట్టనిపించేది. ఆనాటి మాతల్లి చలవే నేడు నాలో జానపద గేయాల సేకరణకు ఎంతగానో కొంత వుత్సాహం, బలం కనిపించ డానికి కారణం.

పట్టుదలతో కొన్ని గేయాలను సేకరించి ఆలిండియా రేడియో, మద్రాసు కేంద్రంవారికి అందజేశాను. వారు నా కృషికి చక్కని ప్రోత్సాహమిచ్చారు. ఆ గేయాలను రేడియోద్వారా ఆంధ్ర ప్రజానీకానికి వినిపిస్తూ నా వుద్యమానికి ఎంతో ప్రోద్బలమిచ్చారు - వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అందజేస్తున్నాను.

నా గేయాలను ఒక సంపుటిగా తీసుకురావడానికి ప్రోత్సహించిన శ్రీ నార్లవారికి కృతజ్ఞతాభివందనాలు.

ఈ కృషికి అమూల్యమయిన సలహాల నిచ్చిన డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారికి, శ్రీ పందిరి మల్లికార్జునరావు గారికి నా నమస్కృతులు.

నా కృషికి ఒకరూపు యివ్వడంకోసం ముందుకువచ్చి సేకరించిన వాటిలో కొన్నింటిని సంపుటిగా ప్రచురిస్తూ - జానపద వాఙ్మయ సంపాదనోద్యమానికి గణనీయమైన చేయూత నిస్తూన్న విశాలాంధ్ర ప్రచురణాలయంవారికి నా ధన్యవాదా లర్పిస్తున్నాను.

సేకరణలో - ఎంతో సహృదయతతో నాకు తోడ్పడిన మిత్రులు - శ్రీ సి. హెచ్. వి. హనుమంతరావుగారికి సంతోష పూర్వకంగా అభివందనాలు అందజేస్తున్నాను.

ఈ గేయాలన్నీ ఆంధ్ర మహాజనులవే. అయినప్పుడు వారు ప్రథమ సంపుటిని స్వీకరించి ఆదరిస్తారని ఆశించడమే కాదు, విశ్వసించ డంలో ఆశ్చర్యమేముంది? ముందు ముందు మరికొన్ని సంపుటాలను అందజేయడానికి కృషిచేస్తాననిమాత్రం విన్నవిస్తున్నాను.

"ఎల్లోరా"

★

విషయసూచి

ఊడ్పుల ప్రారంభ	13
పిల్లతో సరసాలు	14
రోయి వరాలు	15
హైలాసో	16
ఓ చిన్నదాన	16
గాజుల జోడూ	17
మాంవ	17
ఎల్లారే	18
కోరికలు	19
తలుపుదగ్గర పాట	20
ఓలోలే	21
పిల్ల పాట	22
ఏల పాట	23
వరికోత పాట	24
(1) సువ్వి పాట	25
పడవ సరంగు పాట	26
చిన్నదాన	27
గాలిబొంబైలే	27
ఊడ్పు పాట	28
యేలేయల్లో	29
గౌరీ-లక్ష్మి సంవాదం	30
ఓ నల్లదాన	31

పడవ పాట	...	—
కోరికలు	...	
విభూతిపండు	...	
లాలిపాట	..	34
తలుపుదగ్గర పాట	...	35
దంపు పాట	..	36
లక్ష్మి-విష్ణు సంవాదం	...	37–39
శ్రీరాములవారి తొట్టె	...	40–42
పిలుపు పాట	...	43
లాలిపాట	...	44
చందమామ	...	45
దంపు పదం	..	46
దంపుళ్ళ పాట	...	
ఊడుపు పాట	...	47
పొగాకు పాట	...	48
జోలపాట		49
దంపులు	...	50
ఆపర బండీ	..	51
ఓరి మొగడా	...	51–52
దంపుడు పాట	..	53
బాసలు		53
చేనుకోత పాట	..	54
రామచిలుక	...	55
దంపు పాట	...	56
సరసాలు	...	56
ప్రశ్నలు	...	57
రోడ్డువేస్తూ పాడేపాట	...	58
వెక్కిరింతలు	..	58

కోరికలు	...	59
దూడ పాట	...	60
గొబ్బిళ్ళు	...	61
పడవ పాట	...	61
వానకోసం ప్రార్థన	...	62
దంపుడు పాట	...	63
చిన్నదానా	...	63
కోత పాట	...	64
గడ్డితొక్కుడు పాట	...	65
దంపు పాట	...	66
బండితోలుతూపాడే పాట	...	66
దంపు పాట	...	67
ఓ చిన్నదానా	...	68
సిరి సిరి మువ్వ	...	69
దంపుడు పాట	...	70
మామిడి పాట	...	71
కారు పాట	...	71
సామోను పాట	...	72
యేల పాట	...	73
అయిలేలో	...	74–76
పసిహృదయం	...	77
దంపు పాట	...	78
పూల పాట	...	79
కోలవేసే పాట	...	80
రోడ్డు బంటా పాట	...	81
నిరబండి	...	82
సువ్వి పాట	...	83
రోడ్డు బంటా పాట	...	84

	...	
మల్లి పొద	...	87
ఒయ్ రాజ	...	
ఏమే నీ పేరు	...	
తడికమ్మ పాట	...	90
చిన్నదానా	...	91–92
సాలు దున్ను	...	93
రేక్కాయ పాట	...	94
ఊత పదాలు	...	95
ఓ చిన్నదానా	...	95–96
అప్పగింతలు	...	97
గంగా – గౌరీ వాదం	...	98–114
ప్రశ్నలు	...	115
రోడ్డురోలరు పాట	...	116
అగ్గరాతిరికాడ	...	117–118
చుక్కల చొక్కా	...	119
తెరచాప పాట	...	120
ఉయ్యాలా	...	121
మామ పాట	...	122
వీడ్కోలు	...	122–123

ఊదుపుల ప్రారంభం

గనపతయ్యా
గనపతయ్యా
ఉండ్రాళ్ళా నీకుపోతురా
ఓ గనపతయ్యా
మందకొడిగ వుండబోకురా ...

గనపతయ్యా
గనపతయ్యా
జమ్మిపత్రిపూజసేతురా
ఓ గనపతయ్యా
ముందెనీకు పూజసేతురా ...

గనపతయ్యా
గనపతయ్యా
మనసునిండు పూజసేతురా
ఓ గనపతయ్యా
మమ్మ ఎపుడు మరువబోకురా ...

గనపతయ్యా, గనపతయ్యా
ఊరిలోన ఊరేగించెదా
ఓ గనపతయ్యా
ఉయ్యాలల ఊపుతానురా ..

గనపతయ్యా, గనపతయ్యా
ఉండ్రాళ్ళా నీకు పోతురా
ఓ గనపతయ్యా, మమ్మ
ఎపుడు మరువబోకురా ...

పిల్లతో సరసాలు

కూలికొత్తావంటె
పిల్లా మరీ ...
కూలంటె కులాస
అయ్యా మాకు ...
నేతకొత్తావంటె
పిల్లా మరీ ...
నేతంటె నేటేను
అయ్యా మాకు ...
ఊడ్పు కొత్తావంటె
పిల్లా మరీ ...
ఊడ్పంటె ఊగులాట
అయ్యా మాకు ...
పత్ర కొడతావంటె
పిల్లా మరీ ...
పత్రంటె వళ్లుమంట
అయ్యా మాకూ ...
కోతకొత్తావంటె
పిల్లా మరీ ...
కోతంటె కోలాటం
అయ్యా మాకూ...!

యే యి వ రా లు

యేయి వరాలో
యేయి వరాలో
ఏకులాడికిన పాప
యఱ్రన్న పాప ॥యే॥

అరూగో అన్నల్లు
వచ్చూచున్నారు ॥యే॥

ఆరెందుకొస్తారు
రాజూలల్లుళ్లు ॥యే॥

రాజూలల్లుళ్లైతే
రారంటే పాప ॥యే॥

నా మాట బోటైతే
మేడెక్కి చూడమను ॥యే॥

గోడపై నుచ్చెన్లు
మేడాపై వేసింది ॥యే॥

కట్టున్న చీరల్లు
చికుకచ్చ లోసింది ॥యే॥

యెందూ బల్లికిమల్లె
ఎక్కింది పాప ॥యే॥

పైడీ బల్లికి మల్లె
ప్రాకింది పాప ॥యే॥

అల్లంతదూరాన
అన్నలను చూసి

చెవ్వా చెవ్వాన పాప
మేడా దిగింది... ॥యే॥

హైలేసో - హావ్వారి హావ్వ
లాగరోరీ - లంగరు తాడూ
పీకరోరీ పిల్లాడి జుత్తూ
జంబైరే జోతు లంగరి
లాగరోరీ లంగరు తాడూ...

మూడునెల్లా ముందాలపోరు
ఆరునెల్లా జన్మ ఖైదు
ఎక్కరానీ పడవా మీదా
సెప్పరానీ దుక్కా మొచ్చే
హైలేసో - హావ్వారి హావ్వ.

ఓ చిన్నదాన

గుంటూరు చిన్నదాన
గుబురూ కేశాలదాన
గుబురూ కేశామీద
గొబ్బి పూలు సోకే

పువ్వాడ చిన్నదాన
పువ్వూల జడలదాన
పువ్వూల జడలమీద
మనసెంత నీకే...

రంగాము పోయి నేను
రంగైన రైక తెస్తే
రంగైన రైక మీద
మనసేల లేదే...

సేతినున్న గాజుల జోడూ
ఈయమని తా వచ్చేనమ్మా
ఈయమని తా వచ్చేనమ్మా
యిచ్చి తెల్లవారి జూడాబోతే
అడవిలో రుద్రాక్షలాయనటమ్మా
రాతిరొచ్చిన సాంబశివుడూ
ఎంతకైనా మాయల వాడూ.

మాఁ ప

ఎల్లొస్తానోయ్ మాఁవ
మల్లొస్తాను
మల్లొస్తానోయ్ మాఁవ
ఎల్లొస్తాను...
కళ్లు తెరిసె తలికి
కళ్లెదుట వుంటాను
వళ్లు యిరిసే తలికి
ఒళ్లోన వుంటాను...
సుళ్లు తిరిగొస్తాను
గళ్లు కదిలొస్తాను ॥ఎల్లొ॥

సక్కని తురాయిక్రిందా
చుక్కలాంటి రాయీమీదా
ముక్కుతూ మూలుగుతూ
ముడుచుకొని తొంగేవు
మురిసినా, తలిచినా
ముంగలే వుంటాను ॥ఎల్లొ॥

ల్లారే

ఎల్లారే నల్లామా॥

అంతరాల పడవమీద
ఎల్లారే నల్లామాను

అందీ పువ్వులు కొయ్యబోతే
ఎల్లారే నల్లమాను

కొమ్మ తగిలీ కొప్పునిండే
ఎల్లారే నల్లమానూ

కొప్పులోనా పువ్వులన్ని
ఎల్లారే నల్లామాను

గొప్పగాను గుబురూనిండె
ఎల్లారే నల్లామాను

గుబురూ కొప్పు పువ్వుల్లోన
ఎల్లారే నల్లామాను

రాలిపువ్వు రంగమెల్ల
ఎల్లారే నల్లామాను

రంగమంత భంగపుచ్చె
ఎల్లారే నల్లామాను.

కా క

మనయింటి యెనకాల
దానిమ్మ చెట్టో
దానిమ్మ చెట్టున్నాది
నాయు డప్పన్నో
దానిమ్మ పండే తినాలి
తింటేను దానిమ్మ
పండే తినాలి
కంటేను తొలుచూలు
కొడుకును కనాలి
కొడుకును కనాలి...

మనయింటి యెనకాల
బత్తాయి చెట్టో
బత్తాయి చెట్టున్నాది
నాయుడప్పన్నో
బత్తాయి పండు తినాలి
తింటేను బత్తాయి
పండు తినాలి
కంటేను తొలుచూలు
కొడుకును కనాలి
కొడుకును కనాలి...

పాట

శ్రీ కాంతామణి నే నీ సఖుడను
శీఘ్రము వాకిలి తీవే నీవు
శీఘ్రము వాకిలి తీవే.

ఓ కాంతుడ నీగుణములు తెలిసెను
ఊరికె వెళ్ళగదోయీ, నీవు
ఊరికె వెళ్ళగదోయీ.

ఈ మాటలు నీవెన్నడాడవైతి
ఏమే అలుమేలుమంగా, అది
ఏమే అలుమేలుమంగా.

భామలమరగిన వాడవు నాతో
పలుకులేలసో—పోయీ— యీ
పలుకులేల పోవోయీ.

పరభామలనే కూడితినని యిట్లు
పలుకుట కారణమేమే సఖి
పలుకుట కారణమేమే.

తరుణులకూడక యుంటె – పువ్వుల
దండలు ఎక్కడివోయీ – పూల
దండలు ఎక్కడివోయీ.

హరిహరి నేనేమెరుగను – భక్తులు
అర్పించిరె వో చెలియా – నా
కర్పించెరె వో చెలియా.

ఓలోలే – ఓలోలె
        పిల్లా నీవూ!
గోంగూర కోయగలవ
        పిల్లా నీవూ?
గోంగూర కోయలేను
        అయ్యా నేనూ
గోళ్ళన్ని కందుతాయి
        అయ్యా నాకూ
ధాన్యమైన దంచగలవ
        పిల్లా నీవూ:
ధాన్యమంటె దగ్గొస్త
        దయ్యా మాకు,
వక్కలైన వడకగలవ
        పిల్లా నీవూ!
వకులంటే యేడుపొస
        దయ్యా మాకు,
ఎల్లైన వెయ్యగలవ
        పిల్లా నీవూ?
ఎల్లంటె వటోను
        ల మాకు
చాపైన యెయ్యగలవ
        పిల్లా నీవు?
చాపంటె చక్కెడత
        అయ్యా నేను

పిల్లా నీవు?
సంతంటు సంతోష
మయ్యా నాకు.

★

పిల్ల పాట

కాటుకెట్టిందిరా పిల్ల
చూడమని.
ఏలో డోముకులాడి...
కమలా బెట్టింద్రా పిల్ల
చూడమని...
కాసులేసింద్రా పిల్ల
చూడమని...
తలకాయదువ్వింద్రా పిల్ల
చూడమని...
లోలకులెట్టింద్రా పిల్ల
చూడమని...
బేసరెట్టింద్రా పిల్ల
చూడమని...
గాజులేసింద్రా పిల్ల
చూడమని...
పట్టాలెట్టింద్రా పిల్ల
చూడమని...
చరుపుచరిచింద్రా పిల్ల
మూడమని...

సూర్యచంద్ర వహ్నిః
శౌర్యమానే చిలుకగంటీ
సూర్యదీప్తి గాయుచుండాగా - యేగంటి లింగ
చూడజూడాశ్చర్యమాయెరా.

కాంతాలపాః
చింతమానూ పుట్టెగదరా
చింత అనలూ కొనలు సాగానా - యేగంటి లింగా
చింతపూసీ పండుపండేరా.

కానరాని యడవిలోన
వానలేని మడుగునిండె
వానలేని మడుగుమీదానూ - యేగంటి లింగా
మానరానీ అగ్ని పొడమేరా.

ఆకులేని యడవిలోన
తోకలేని మృగము పుట్టె
తోకలేని మృగము కడుపునా - యేగంటి లింగా
ఈకలేని పక్షి బుట్టెరా.

వరికోత పాట

జంబైలోతే - జోతులంగరు.
అన్నాలారా - తమ్మాల్లారా
జంబైలోతే - జోతులంగరు
జోరీగుళ్ళా యీడీలోనూ
జోరూచేసీ పలకారన్నా
మిద్దీమీదా - మిరపాచెట్లూ
నీళ్ళు లేకా - జోగీపోయే
అంతరాలు - పడవామీదా
అందీపూలూ - కోయాబోతే
రాలీపూవూ రంగామెల్లి
రంగామంతా భంగాపుచ్చే
మంచినీళ్ళ - బావీకాడ
పుట్టామీద - పాలా పిట్ట
కొట్టాబోతే - తేలూ కుట్టె
బావాగారు మంతారించె
భల్లూ భల్లూ తెల్లా వారె
ఎఱ్ఱి చెరువూ గట్లామీద
ఎడ్లామేపే - చిన్నవాడా
ఎడ్లాకేసే - పాలీకేక
నాకు యేస్తే నేనూరాను.

సువ్వి సువ్వి సువ్వానీ
సుదముఃఖు దంచెదరో - లాల

వనితల మనసులు కుందెనచేసిటు
వలపులు తగనించో - ఓ లాల

కనుసన్నల నెడి రోకండ్లానూ
కన్నెలు దంచెదరో - లాల

బంగరు చెరగుల పట్టుపుట్టములు
కంగులు దూలగ నో - లాల

అంగనలందరు నతివేడుకతో
సంగడి దంచెదరో - లాల

కురులుదూలగ మంచి - చన్నాల్ల
సరులు దూలాడంగనో - లాల

అరవిరిబాగుల నతివలు ముద్దులు
గురియుచు దంచెదరో - లాల

ఘల్లుఘల్లుమని కంకణ రవములు
పల్లవ పాణులకో - లాల

అల్లన నడుములు అలసియాడ సతు
లొల్లన దంచెదరో - లాల...

కప్పురగంధులు కమ్మని పువ్వుల
చప్పరంబులనే - ఓ లాల

తెప్పలుగారని దేలుచు గోనే
టప్పని బాడెదరో - లాల.

పడవ సరంగు పాట

నేలను నమ్మి ఏలేలో
చెట్టూ వున్నది హైలే..

చెట్టును నమ్మి ఏలేలో
కొమ్మా వున్నది హైలేసా

కొమ్మను నమ్మి ఏలేలో
రెమ్మా వున్నది హైలేసా

రెమ్మను నమ్మి ఏలేలో
అమ్మి వున్నది హైలేసా

అమ్మిని నమ్మి ఏలేలో
పువ్వూ వున్నది హైలేసా

పువ్వును నమ్మి ఏలేలో
పిందే వున్నది హైలేసా

పిందెను నమ్మి ఏలేలో
కాయా వున్నది హైలేసా

కాయను నమ్మి ఏలేలో
పండు వున్నది హైలేసా

పండును నమ్మి ఏలేలో
నేనున్నాను హైలేసా

నన్ను నమ్మి ఏలేలో
నువ్వున్నావు హైలేసా.

చిన్నదాన

గూడూరు చిన్నదాన
గూడూరు గుట్టాలదాన
గూడూరు గుట్టాలమీద
గాజులుంటే సోకే... ॥ఓ చిన్నదాన॥

నీలి నీలాటి దాన
నిలువు సన్నాటి దాన
నీలి నీలాము మీద
నగలుంటే సోకే... ॥ఓచిన్న॥

సన్న సన్నాని దాన
సన్నాని కురులా దాన
సన్నాని కురులా మీద
జాజి గుత్తి సోకే... ॥ఓ చిన్న॥

★

జాలి బొంబై లే

జాలి బొంబై లే - జాలిరా ఓ చేలిజెల్ల
జాలి బొంబై లే - అన్నలార తమ్ములార
జాలిబొంబై లే - అందమైన షోకులార
జాలిబొంబై లే - సూకుమోత చేరిమోత
జాలిబొంబై లే - మాగునూగు మీసగాళ్ళు
జాలిబొంబై లే - నూటికొక్క కాపుబిడ్డ
జాలిబొంబై లే - జోరుతో జొన్నాడదాటి
జాలిబొంబై లే - బారుతో బందారుదాటి
జాలిబొంబై లే - జాలిరా ఓ చేలిజెల్ల...

ఓ అరిజెల్ల
జెరిమోత
ఓ నల్లనేలల
దున్నదలచేరా
మొక్క–బోతే
ఓదయ్యమైరా
పట్టైనాడీరా
ఓ మానయుంబాధా
గాలి మోతారా
ధూలిమోతారా
ఓ కేమిరన్నయ్యా
ఓ ఉసారి లేదురా
ఓ రాగిడబ్బూబరా
యూడు ముంతారా
ఓ బొట్టుపెట్టారా
బొమ్మ చూడారా
ఓ మిద్దె మీదారా
మిరప చెట్టురా
ఓ కాయ చూడారా
ఓ నీలు లేవూరా
పాలు లేవూరా
ఓ కూకున్నాడీరా
కుజ్జిగుంటూరా
ఓ మేతి రోడూరా
దా నెంప వెళ్ళారా
ఓరి కంచమంతరా

ఓ గుడిసెలోమ్మా
ఓ మానికంతర
ఓ రోటు తోసిరా
ఓ అరిజెల్ల
భేరిమాత

★

యే లే య ల్లో

యిలేయల్లో
యేలేయల్లో
యేలేయల్లా... ॥యే॥

తోటామధ్యా యిల్లూచూడూ
తోటచుట్టూ చెట్లూచూడూ
ఇంటిదానీ కంటపడకా
ఇంటిలోనీ పిల్లని చూడూ
పిల్లాసిగలో పూలూ చూడూ
పిల్లాదానీ సోకూ చూడూ
సోకూ సూసి జాతి సూసి
జాతిసూసి, నీతీసూసి
జాలిగానే దాన్ని చూడూ
చూరువార దాన్ని చూడు
తీరుగానే దానీచేరి
కొప్పులోని పూలాతోటి
తిప్పులాడి పిల్లాతోటీ
ఆడరా నీ కందీనంత
ఆశదాన్ని పొందినంత.

గౌరి - లక్ష్మి సంవాదం

గౌరిదేవి నీ శంభు దేవునకు
గళమున నలుపేమమ్మా -
నారీమణి నీ విష్ణు దేముడూ
నలుపుకాదుటే కొమ్మా -
ఏమి లేక నీ కాంతుడు జగమున
ఎద్దు నెక్కెనేమమ్మా -
పంతముతో నీ కాంతుడు
పసులకాసెనా కొమ్మా -
అద్దులేక నీ వల్లభుడూ
సుఖమాడ రూపమేమమ్మా -
ముద్దుగుమ్మ నీ మురహరి పెనిమిటి
మోహిని కాదటె కొమ్మా -
పంకజాక్షి నీ శంకరి కరమున
జింక వున్నదేమమ్మా -
పంతముతో వనవాసము కేగి
జింకను వేసెనె కొమ్మా -
చింతలేక నీ కాంతుడు బ్రహ్మను
శిరసు త్రుంచెనే మమ్మా -
పంతముతో రావణబ్రహ్మను
పదితలలు త్రుంచెనే కొమ్మా -
విశాలాక్షి నీ విభుని మాయలా
జంగము కులమే మమ్మా -
పాలుపెరుగు లమ్మగను గొల్లవారి
కులముకాదుటే కొమ్మా —
పార్వతిదేవి నీ విభునికి
నిలువున పాములున్న వేవమ్మా —

అష్టరీతి కాలంగి పాడులో
నాట్యము చేసిన కొమ్మా —
పార్వతిదేవి వైదేహి పలికిన
పంతము వినరమ్మా —
విన్నవారికే విష్ణులోకమూ
కైలాసము కాదటె కొమ్మా —

★

ఓ న ల్ల దా న

అంచూన నల్లజీర
అచ్చాము తెల్లచీర
అందూనా శీతాఫలమే
ఓ నల్లదాన
అందూ నా మనసే
ఓ నల్లదానా –
గొప్పాగ నిన్ను చేరి
నీటూగ యాత్ర కెడితే
నీతికి భంగమాయెనే
ఓ నల్లదాన
నిన్నూనే విడువాలోనే
ఓ నల్లదానా –
చెంపాను కమ్మల జంట
చేతూల గాజుల జంట
నీముందు సోకులెందుకే
ఓ నల్లదానా
నాయుందు పరాకెందుకే
ఓ నల్లదానా...

పడవపాట

నీటిని నమ్మి ఏలేలో
నేలున్నదీ హైలేసా
నేలను నమ్మీ హైలేసా
పంటావున్నది హైలేసా
పంటను నమ్మీ ఏలేలో
ప్రజలుండారూ హైలేస
ప్రజలకోసం ఏలేలో
పంటున్నాదీ హైలేసా
పంటను నమ్మీ ఏలేలో
కాపున్నాడు హైలేసా
కాపును నమ్మీ ఏలేలో
రాజ్యం ఉండది హైలేసా
రాజ్యాన్ని నమ్మీ ఏలేలో
రాజుండాడూ హైలేసా
రాజ్యంలోనా ఏలేలో
నువ్వున్నావు హైలేసా
నిన్నూనమ్మీ ఏలేలో
నేనున్నాను హైలేసా
మనలను నమ్మీ ఏలేలో
పడవుండాది హైలేసా
పడవను నమ్మీ ఏలేలో
బ్రతుకుండాదీ హైలేసా
హైలేసో...హైలేసా..

కోరికలు

పండ్లతో నిండిన పచ్చని గంప
పడతులకు కోరిక దింపండి గంప
పచ్చగా పండినా పనస ఫలాలు
పడతులకు మనసారా పంచండి తొనలు
కోరగా వేగినా మొక్కజొన్నల్లు
దోసిలితో పంచండి పడతులందరికి
పండ్లతో నిండినా మా మనసునిండు
పండంటి పాపడూ కావాలిమాకు
పడతులకు కోరిక దింపండి గంప
పండ్లతో నిండిన పచ్చనిగంప.

★

విభూతి పండు

వేసుకొన్నా చంద్రహారము
వేసుకొమ్మని తానిచ్చేనమ్మా
వేసి తెల్లవారి చూడబోతే
కాశిలో రుద్రాక్షలాయెనటమ్మా
రాతిరొచ్చిన సాంబశివునీ
నమ్మరాదే అవునే ఓయమ్మా...
పూసుకొన్నా పునుగు జవ్వాజి
పూసుకొమ్మని తావచ్చేనమ్మా...
పూసి తెల్లవారి చూడబోతే
కాశిలో విభూతి పండాయనుటమ్మా..
రాతిరొచ్చిన సాంబశివుడూ
ఎంతకయినా మాయలవాడూ...

లాలి పాట

లాలి శ్రీ జనలోల
లీలా వినోదా
లాలి ద్వారకపురి
బాల గోపాలా...

తొలుత బ్రహ్మాండంబు
తొట్టిగా వేసి
నాలుగూ వేదములు
గొలుసులమరించీ
బలునైన ఫణిరాజు
పాన్పులమరించీ
చిత్తమని యేటి
దూలములు వేసి...

అందముగ జాంబవతి
చందనము పూయ్యా
పొందుగా కాళింది
పూవులందియ్యా
మందయానయు రాధ
మనపు లందియ్యా
ఇందుముఖి లక్ష్మణా
వింజామరెయ్యా...

చుట్టుగోప స్త్రీలు
తొట్టె నూచంగా
కోట రంగారాజు
కోర్కెలాడుగంగా...

తలుపుదగ్గరపాట

(శి)వభక్తులకే దయగలవాడను
(శి)వుడందురు నా పేరూ - సాంబ
(శి)వుడందురు నా పేరూ

శివనామంబులు సకలెందుల జెల్లును
చేరికతో వుండవోయీ - శివ
చేరికతో వుండవోయీ

వడిగిన లందిన కుంతన లొసగెటి
ఉరపతి దరుడనె గౌరీ - నే
ఉరపతి దనుడనె గౌరీ

ఉరపతి దనుడవైతే యెలాయెను
వడలు కడకు పోవోయీ - శివ
వడలు కడకు పోవోయీ.

బలాన రాముడు బలసతి నడిగిన
బలిదుండుడనే గౌరీ - నే
బలిదుండుడనే గౌరీ.

బలిదుండుడవైతే యేలాయెను
భక్తులిళ్ళకు పోవోయీ - శివ
భక్తులిళ్ళకు పోవోయీ.

కొమరుగ గంగని జటలో నించుకు
కొమర జంగాన్నే - గౌరీ - నే
కొమర జంగాన్నే గౌరీ.

కొమర జంగమైతేమాయెను
కొమరులిండ్లకు పోవోయీ - శివ
కొమరులిండ్లకు పోవోయీ.

కాశీ లోపల కొలువు లోసగలి
గంగాధరుడన గౌరి – నే
గంగాధరుడన గౌరి.

వాశికి హోలాగై తిరిగే మరు
వార్నాశికైనె వుండవోయీ – శివ
వార్నాశికైనె వుండవోయీ.

★

దంపుపాట

చుట్టాలొచ్చారురా
చూడే మంగయ్యా... ॥ చుట్టా ॥

వాకిట్లో పీటేసి
తిట్టే మంగయ్యా... ,,

నల్లేరు కాడ తెచ్చి
నలుపే మంగయ్యా... ,,

ఉబ్బంత కాడ తెచ్చి
ఉసిరే మంగయ్యా... ,,

దూలగొండా తెచ్చి
దులుపే మంగయ్యా... ,,

లక్ష్మి - విష్ణు సంవాదం

కలికి కవాటము
బంధన చేసిన
కారణమేమే లక్ష్మి - నీకు
కారణమేమే లక్ష్మి.

కారణ మేమని
అడిగెవు నీమది
తెలియు లేద ధవలాక్షా - మరి
తెలియ లేద ధవలాక్షా.

తెలిసీ తెలియక
చింతను చేరితి
వంత మేలనే లక్ష్మి - నీకు
వంత మేలనే లక్ష్మి.

కొంచపు జాతని
చెంచిత సవతని
చింతదీరెనో సామీ - నాకు
చింతదీరెనో సామీ.

జిలుగుపు ఓదల
చీరలు తెస్తిని
చెంత చేరవే లక్ష్మి - నా
చెంత చేరవే లక్ష్మి.

జిలుగుపు ఓదల
చీరలు తెస్తే
చెంచిత చేరును పోవోయ్ - నీవు
చెంచిత చేరును పోవోయ్.

చేపట్టు చెల్వ బంగారు
రవికలు తెస్తినే

జాగుసేయకే ధవళాక్షి - నను
చేరనీయవే కమలాక్షి.

జాల్వారు బంగరు రవికలు
చెంచీత కిచ్చిన
వలునుస్వామీ - నీవిచ్చిన
వలును స్వామీ.

ఇప్పపు బంతులు
ఇంపుగ దెస్తిని
ఇంపుగ యేలవె లక్ష్మి—నను
ఇంపుగ యేలవె లక్ష్మి.

ఇప్పపు బంతులు
ఇంతి చెంచితకి
ఇస్తే యేలున్న స్వామీ - నిను
ఇస్తే యేలును స్వామీ.

మల్లెపు బంతులు
మగువరో తెస్తిని
మన్నించేలవే లక్ష్మి-నన్
మన్నించేలవే లక్ష్మి.

మల్లెపు బంతులు
మగువ చెంచితకిస్తే
మన్నించేలును స్వామీ - నిను
మన్నించేలును స్వామీ.

రవ్వలు చెక్కిన
రాగిడి తెస్తిని
రానియ్యవె ఓలక్ష్మి - నను
రానియ్యవె ఓలక్ష్మి.

రవ్వలు చెక్కిన
రాగిడి తెస్తే

చెంచిత కివ్వగదోయీ - నీవు
చెంచిత కివ్వగదోయీ.

గరిమ్మిష్టమ్మున
గండభేరుండంబులు
గాసి పొందితినే భామా - మేము
గాసి పొందితినే భామా.

గండభేరుండంబుల
గాసి బొందితే
చెంచిత యేలునుస్వామీ - నిను
చెంచిత యేలునుస్వామీ.

శరణే శ్రీహరి శరణే లక్ష్మి
శరణంటిని గైకొనవే - లక్ష్మి
శరణంటిని గైకొనవే.

కొత్త పెళ్ళికొడుకై నీవూ
వర్థిల్లుము వసుదేవా - స్వామీ
వర్థిల్లుము వసుదేవా.

పద్మదుంధి నీ పాదములాకూ
వందనములు పదివేలే - లక్ష్మి
వందనములు పదివేలే.

నవ్వుతు శ్రీ లక్ష్మి వాకిలి తీసెను
గడియతీసె వరలక్ష్మి అపుడే
గడియతీసె వరలక్ష్మి.

మదనజనక తన
మగువని తోడుకొ
మందిరములకే తెంచెన్ - లక్ష్మి
మందిరములకే తెంచేన్.

శ్రీరాములవారి తొట్టె

శ్రీ వెలయు అయోధ్యలో
దశరథులు వెలసి వేడుకనుండగా
ఆ వనజనాభులపుడూ
భూమిలో అవతరింపుచు నుందురు
పుత్రకామేష్టి చేల్య
ఆ రాజపుత్రులను కోరగానూ
పాత్రతో పరమాన్నమూ
తెచ్చి ఆ పరమపురుషులకిచ్చిరీ
పరమాన్న మపుడు తెచ్చీ
ఆ రాజు పడతులకు యివ్వగానూ
సరగునా గర్భమునను
ఉదయించి సంతోషమున యుండిరీ
ఆరు నెలలాయెననుచూ
కౌసల్యకపుడు శ్రీమంతమునకు
ఆరూఢిగా చేయరే
వశిష్టాదులందరూ దీవించిరీ
దశమమాసము వచ్చినా
కౌసల్య ప్రసవసమయ మందునా
కుశలముగ ముగ్గురికినీ
సుఖముగా సుతులు నలుగురు కలిగిరి
అప్పుడా రాజుతోనూ
ఈ వార్త చెప్పినా విన్నగానే
ఒప్పయిన వస్త్రములనూ
బహుమాన మిప్పించి పుష్పాంగనూ
రంగైన శాల్వాలనూ
చెక్కించి బంగారు తొట్టెలకునూ

అంగనా మంచలా కొరకా
దశరథులు అలివేస్య నంపించిరీ
ఆణిముత్యపు చేరులూ
తొట్లపై అసుమాన గిరికిలట్టీ
పాలుపైన పూలసాదులూ
తొట్లపై పూలు సింగారించిరీ
కనులగాటుగ దీర్చెనూ
రాములకు కడువేడ్కతో కౌసల్య
దిష్టిచుక్క మరిపెట్టీ
రాములకు జగమెల్ల వెలుగుగాన
పసుపుకుంకం పువ్వులూ
మేలైన పన్నీరు గంధములనూ
పసిడి తబుకుల వుంచుకో
సుమిత్ర సుభతులకు తాయిచ్చెనూ
పట్నీలు భాగాలనూ
మేలైన పండు టెంకాయలూను
పసిడితబుకులవుంచుకో
సుమిత్ర సుభతులకు తాయిచ్చెనూ
నూరు గరిసెల సెనగలూ
నీళ్ళలో నానబోయించి తెచ్చి
పారిజాతులకు నల్ల
కౌసల్య వాయనాలిప్పించెనూ
ముడ్డిక్రిందా సెనగలూ
కౌసల్య గొడ్రాళ్ళకిప్పించెనూ
కోరి కొడుకుల కనమనీ
కౌసల్య గొడ్రాళ్ళ దీవించెనూ
ఊచమని ఊంతులూచ
ఊడమని పరమ భాగవతులార

ఆడమని రంభలారా
ఊయాలలూగుమా రంగశాయా
సత్యస్వరూపుడమ్మా
ఈ బిడ్డ అచ్యుతానంతుడమ్మా
అత్యంత సుకుమారుడే
ఈ బిడ్డ ఆదినారాయుడా చంద్ర
వటపత్ర శాయనూడమ్మా
ఈ బిడ్డ వైకుంఠపురివాసుడూ
పూర్ణంపు చంద్రుడమ్మా
ఈ బిడ్డ పురుషోత్తముడందురూ
కరుణాకటాక్షుడమ్మా
ఈ బిడ్డ కంసునికి వైరి యితడూ
కుటిలకుంతల చూడకే
దశరధులకోర్కె లీడేరెనమ్మా
చద్దులాడుచు కొందరూ
తమతమా సుఖములను తెల్పుకొనుచూ
నిద్దరని ఉల్కిపడుచూ
ఉల్కిపడి పొద్దుపోయెననుకొందురూ
అప్పుడా దోవలోనూ
సెనగలూ ఒప్పుగా నమిలి చూసి
ఉప్పు లేదనుచు వనిత
మరివనిత చప్పగా వున్నదనుచూ
శ్రీరామ నామంబులూ
ఎవరైన జపముచేసిన చాలునూ
వారలకు భయమేటికే
వైకుంఠవాసులై తమరుందురూ

శ్రీరామ తొక్కె యిపుడూ
ఎవరైన పాడినా, విన్నగాని
సకల సంపదలు కలిగి
సౌభాగ్య పదవిలో తమకుందురూ

★

పిలుపు పాట

అవతలి గట్టున
నువ్వే రావయ్యో
ఇవతలిగట్టున
నేనే వస్తానో -
ఏమిటి రాజా
కంటిని బాధ
ఎన్నడు పడలేదూ ||అవతలిగట్టున||

లుంగీ వేసుకు
నువ్వే రావయ్యో
లంగా వేసుకు
నేనే వస్తానో
కాటుకెట్టి
నేనే వస్తానూ ||అవతలిగట్టున||

వాచీపెట్టి
నువ్వే రావయ్యో ||అవతలిగట్టున||
అవతలి గట్టున
నువ్వే రావయ్యో
ఇవతలి గట్టున
నేనే వస్తానూ.

దంపుపదం

కోడలా కోడలా
పచ్చిపాలామీద
మీగడేదే ?
వేడిపాలామీద
వెన్న లేదే ? ॥కోడలా కోడలా॥

అత్త నువ్వుబెట్టి
ఆరేళ్ళుగాని
పచ్చిపాలామీద
మీగ డుంటుందా ?
వేడిపాలామీద
వెన్న వుంటుందా ?

★

పంపుళ్లపాట

కూతురూ పుట్టినది
కుందు పుట్టినది
దండాన కోకలకి
దాతా పుట్టినది
సువ్వి – హో – సువ్వి
కూతుకు పెళ్ళమ్మ
కొడుకు వడుగమ్మ
ఆడపడుచు సమర్త
అల్లుడి మనుగుడుపు
సువ్వి – హో – సువ్వి

ఊడుపు పాట

ఎండా దగ దగ లాడి
పచ్చా నిగ నిగ లాడి
దండా నీ కెవరేశారూ
కొండమ్మ బుల్లీ
దండా నీ కెవరేశారూ ?

మేన త్తకొడుకమ్మ
ముద్దూల బావయ్య
దండా నందియ్య వేశారూ.
కొండమ్మబుల్లీ
దండా నందియ్యవేశారూ

వారుచేసే దమ్ములాకు
మనమూడ్చే ఊడ్పులాకు
బలే గమ్మత్తు గున్నాదిలే
కొండమ్మ బుల్లీ
బలే గమ్మత్తుగున్నాదిలే

వాడి పళ్ళే పకోడీలు
వాడి ముఖమే దుకాణం
బలే గమ్మత్తు గున్నాదిలే
కొండమ్మ బుల్లీ
బలే గమ్మత్తు గున్నాదిలే

పొగాకు పాట

రాయ పొగాకా
పాయ పొగాకా
మద్దూరు లంకాది
మంచి పొగాకు.

ఆలీ మొగలీ సందు
అలుకూలూ వచ్చాయి
అలుక తీర్చల్లే
కులుకు పొగాకా

చెవుల పిల్లి చెంచెయ్యాగారి
చెట్ల పొగాకా
ఈడిగలు తాగేటి
ఈకల పొగాకా.

కాపూలు తాగేటి
కంపు పొగాకా
మాలోళ్ళు తాగేటి
మంచిపొగాకా.

రాయ పొగాకా
పాయ పొగాకా
మద్దూరు లంకాది
మంచి పొగాకు

జోలపాట

ఉల్లాయాచీ - చొల్లాయాచీ
పొద్దూ పొద్దూ ఒక చాయ
పొద్దెక్కె చాయ
ద్రపోయె [illegible] స్మ
పొన్న పూచాయ
జాము జాము ఒక చాయ
జామెక్కె చాయ
జామూపై చెల్లెమ్మ
పాజా పూచాయ
దాటురా గుంటక్కె
తలగడక పోతే
జల్లు జల్లుమని రాలె
జాజి పువ్వులు
నిద్రపో చెల్లెమ్మా
నీ నిద్రకేలా
నిద్ర కన్నెకలొచ్చి
నిన్ను లేపెదరు
నిద్రకూ వెయ్యేళ్ళు
నీకు వెయ్యేళ్ళు
నినుగన్న తల్లికి
నిండూ నూరేళ్లు
అందరీ మామల్లు
చందమామల్లు

చెల్లమ్మ మామల్లు
రామలక్ష్మణులు
చెల్లమ్మా బుద్ధులూ
వేణు నాదములు
నిండు పున్నమినాడు
చందమామ నిన్ను
కోరి పోయాడమ్మ
నీ మేనమామ

పంపులు

బావలందరు గూడి
బండెక్కి వెడుతుంటె
అందులో పెదబావ
బండెక్కి వెళ్ళు...

తెడ్డిరిగి ముడ్డిరిగి
మూతీ పల్లిరిగీ
మూతీ పళ్ళిరిగిన బావ
నాకేమి తెచ్చావా.

మూటాతో చక్కిలాలు
మువ్వంచు చీర
కావిడతో చక్కిలాలు
కరకంచు చీర...

ఆపర బండీ
అంతరాల ఆ బండీ
ఆపర బండీ
చీరకట్టుకొస్తాను
రయిక యేసుకొస్తాను
కాటుకెట్టుకొస్తాను
బొట్టుపెట్టుకొస్తాను
తలదువ్వుకొస్తాను
పువ్వులెట్టుకొస్తాను

ఓ రి మొ గ డా

ఓరి మొగడా
ఒయ్యారి మొగడా
నాయేలి పడ్డ
పాటుచూడు
నివు దయగాల
మొగుడవైతే
నేను చిత్రమయిన
చీర గట్టి
నేను రత్నమయిన
రయిక తొడిగి
కాటు కెట్టుకు
కమతలాగున్నాను

బొట్టెట్టుకు
బొమ్మలాగున్నాను ||ఓరి మొగడా||
నే గజ్జిలా
కొడవలుచ్చుకుని ,,
నే గుంటూరు చేలోకి ,,
నే వరికోత కెళ్ళాను ,,
నన్నెండ్ర కాయ
కరచింది ,,
నీవు ప్రేమగలా
మొగుడవె తే ,,
నీవు డాటరు
మందెయ్యించు ,,
నీవు ప్రేమగలా
మొగుడవైతే ,,
సరసమైనా
మొగుడవైతే ,,
నాకు సంధి మంత్ర
మేయించు
ఓరి మొగడా ,,
ఒయ్యారి మొగడా
నా యేలి పట్టి
పాటఁచూడు
ఓరి మొగడా.

ద   పు తు పా

మొకుగు బియ్యాం కూడు
మొత్తళ్ళా పులుసూ
మెల్పిగ దంచుకో
మేనత్త కొడకా...

ఎక్కిళ్ళు వత్తేను
ఎక్కి తొక్కండి
ఎరువు చాలా పోతేను
బల్లాలెత్తండి

బా స లు

అన్న దమ్ముల బండి కట్టి
పరుగు పరుగున పోయేవాడా
బండి దిగి బాసలాడరా
నాగూరి రాజా
దండసాగనూ చూడగా రారా.

ఆకసమునా సందామామా
అందరానీ సల్లని మామా
అంతు తెలియని బండిబాటోయీ
నాగూరి రాజా
అందునే మన బాసలన్నినోయ్.

ఊదరాడ గట్ల మీద
గింజకావలి కాసేదానా
గంజకోసం ఎద్దులొచ్చాయో
నాగూరి రాజా
బాసలాడా మరలివచ్చానే.

చేను కోత పాట

ఎలే మాలి
ఎలే మాలి
ఏ...సః———ఓసో...
ఏటి మీద
పనా మాలి – ఏ...సో...
ఏటి వార
యేపా జెట్టు – ఏ...సో
ఎక్కి చూస్తె
ఢిల్లి కోట – ఏ...సో
ఢిల్లి కోట
చల్లాగుంటె – ఏ ... సో......
చిల్లారప్పులు
చెల్లాగోడత – ఏ...సో...
పాలాపాలు
పాలా పాల ఏ...సో...
పాలా పాల
బలుసూకూర ఏ...సో...
నేలా నేల
నల్లికూర ఏ...సో...
పుట్టామీద
పాలాపిట్ట ఏ...సో...
కొట్టాబోతే
తేలూకుట్టె ఏ...సో...
బావాగారు
మంతారించె ఏ...సో...

అలీ కొమ్మల
చింతా చిగుగూ ఏ...సో...
వండీ పెట్టె
వలపూ తీరె ఏ...సో...

రా మ చి లు క

చిలుక చిలుక రామ చిలుక
పలక నంటుందీ
అత్త తెచ్చిన కొత్తకోక
కట్టనంటుంది.
మామ తెచ్చిన సన్నబియ్యం
దంచ నంటుంది
అవ్వ తెచ్చిన ఆది రసం
తినా నంటుంది.
మొగుడు తెచ్చిన మల్లెపూలు
ముడవ నంటుంది
కటారి కోకమీద
కన్ను వేసిందీ.
మామ కొడుకుమీద
మనసు ఉంచిందీ.

రోడ్డు వేస్తూ పాడే పాట

జోరులో జొన్నాడ దాటి
బారులో బందారు దాటి
ఓ లాగరా లాగార నాయన
ఓ నిమ్మ చెట్టుకి నిచ్చెనేసి
నిమ్మపళ్ళు కోయ్యబోతే
నిమ్మముల్లు రొమ్మునాటె
ఓ చీరులోల్ల చిత్తకల్లు
రయికలోల్ల రత్తగుల్ల
ఓ అన్నలారా, తమ్ములార
ఓ అందమైనా శూరులార.

వెక్కిరింతలు

పూవూ లెట్టిందిరోయ్
పూవూ లెట్టిందిరోయ్
పూవుల కోక మీద
పునుగూ పూసిందిరోయ్
బొట్టూ పెట్టిందిరోయ్
బొట్టూ పెట్టిందిరోయ్
బొట్టూలాంటి - ముక్కు
బాసా పెట్టిందిరోయ్.
నన్నూ చూసిందిరోయ్
నన్నూ చూసిందిరోయ్
నన్నూ చూసినంత
నవ్వే, లేసిందిరోయ్.

కో కలు

కోటాకు యెల్లాలి
కోటాకు యెల్లాలి
కోటప్ప కొండాకు
యెల్లీ రావాలీ
కోటప్ప తిరుణాలు
సూసీ రావాలీ.

కొండాకు యెల్లాలి
కొండాకు యెల్లాలి
కొండాల తిరుపతి
యెల్లీ రావా
యేడు కొండలోడిన్ని
సూసీ రావ

అలివేలు మంగమ్మ
అలివేలు మంగమ్మ
అలుగూలు తీర్చగ
పోయీ రావాలీ
అలివేలు కుంకూమ
అందీ రావాలీ.

మోత పాట

మాదీ దూరంగబెట్టి
పంచేకర సాహేబా
ఎర్రకోక పిల్లనాకె
కావాలిరా...
అప్పలమ్మ గండికాడ
కప్ప చచ్చిందీ
రారోరీ తమ్ముడా
మోసుకెడతాము
నాయెద్దు, నీయెద్దు
నీళ్ళు కెళ్ళింది
తాతగారెద్దొచ్చి
తనిమి తరిమింది...
మామగారెద్దొచ్చి
మూత్ర మేసింది
ఎద్దు కొమ్ములమీద
పొద్దు పొడిచిందీ
పొద్దుపోయి నాగన్న
గుడ్ల కొచ్చింది
అందులో ఓ గుడ్డు
జారిపోయింది
జారిపోయిన గుడ్డు
జల్లిడ కలిసింది
జల్లెడలో సీతమ్మ
స్నాన మాడింది.

గొబ్బియళ్ళో గొబ్బి గొబ్బున
చెలియాలందరు గొబ్బి పాటలు

సర్వమునకు సృష్టికర్త
ఈశ్వరుడొక డున్నా
సర్వేశ్వరుని ఘనత నాకూ
చక్కగ వినిపించారే
నల్లగ నుంటునా లేక
తెల్లగ నుండూనా
ఎట్టి గుణము కలవాడూ
ఎవరికి మంచి వాడే
దుష్టతనము మనలో వుంటే
చేరి బుద్ధులు చెప్పావే
గొబ్బియళ్లో గొబ్బి గొబ్బున
చెలియాలందరు గొబ్బి పాటలు

లాగదోరి లంగరు తాడూ
హైలేసో హావ్వారి హావ్వ. . .
రేమిరామా యన్నాలారా
అందమయినా తమ్ముళ్ళార

ట్టూ తిరుగువాడా ,,
నూతిలో పుల్లేసువాడా ,,
పుల్లసోకూ నాకూ తెలుసూ ,,
ఒల్లకాదూ మల్లీపోరా ,,
అందమయినా శూరూలారా ,,
అందమయినా తమ్ముళ్లారా ,,
లాగరోరీ లంగకు తాడూ ,,
హేలేసో హావ్వారి హావ్వ ,,
హే.....లే.....సో.....

వానకోసం ప్రార్థన

మొర్రో మొర్రో వాన దేముడ
మొర్రో మొర్రో వాన దేముడ
మమ్మింత దయజూచి
మావాడకే రావ...
ఏనుగులాంటి మాగోళ్ళు
ఎత్తులాడి పోయారు...
కూడొండ లేదంటు
కుండెట్టి కొట్టాడు...
మండెడు గంజిలేదాని
మండెట్టి కొట్టాడు ...
ఈనుతున్న చేలన్ని
ఎండిపోవు చున్నాయి...
పండుచున్న చేలన్ని
పండువారి పోయాయి...
దుక్కిటెద్దు లన్నియు
తూలిపోవు చున్నాయి...

దంపుడు పాట

ఈయేలా ఈ వొడ్లు
దంగవు గామోలూ
ఏలూరు సంతాకు
ఎల్లను గామోలూ...
ఏగాణి గోంగూర
తేనూ గామోలూ
ఎగరేసి తాలింపు
పెట్టను గామోలూ...
సందాలా మావోరి
కెట్టను గామోలూ
ఈయేలా ఈవొడ్లు
దంగవు గామోలూ.. ,,

చిన్నదానా

ముక్కుపుడకల చిన్నదానా
మనమెక్కుదామా రైలుబండీ
నీ చక్కదనమును చూడా
వాడెక్కనివడే జాతీవాడూ
ముక్కుపుడకల చిన్నదానా
మనమెక్కుదామా రైలుబండీ
వేమగిరి గట్లామీాదా
వెళ్లుదామా జంటాగానూ
ముక్కుపుడకల చిన్నదాన
మనమెక్కుదామా రైలుబండీ

కొత్తపాట

రోడ్డోర కోతకీ
రానే పిన్నమ్మా... ,,
సుజజ లెక్కోస్తారు
రానే పిన్నమ్మా... ,,
చూసారు ిన్నమ్మా
పిన్నమ్మా... ,,
కారుమీాదొస్తారు
రానే పిన్నమ్మా... ,,
కసురుకుంటొాస్తారు
రానే పిన్నమ్మ... ,,
గాంజులన్ని చిట్లుతాయి
రానే పిన్నమ్మ... ,,
కోకంత నలుగుతాది
రానే పన్నమ్మ... ,,
పాపిడంత చెరుగుతాది
రానే పిన్నమ్మ... ,,
సరసోళ్లు సూతారు
రానే పిన్నమ్మ... ,,
చూస్తారు పిన్నమ్మ
రానే పిన్నమ్మ... ,,
చేతులన్ని కందుతాయి
రానే పిన్నమ్మ... ,,

పిల్లోణ్ణొక్కడ
కూకడేసి
పుల్లల
దాని పెల్ల
దాని కొందుకో -
సందకాడ దాని
సందు కాచాడే -
పిలెంకడి చల్దికూడు
ప్ల తిన్నా
నెంకన్నా కాపూ
మా మాలపల్లి రాకయ్యా
నిన్నమద్దినాలరా
జొన్న చేనుకాడరా
నువ్వావతల- నేనవతల
కాలవవతలా
పిల్లో ణ్ణొక్కడ
కూకడేసి
పుల్లల కెల్లిందో

ఫు పాట

ఏపా చెట్టూకాడ నాబొమ్మరిల్లూ
కూకోర అన్నయ్యా కూడొండుతాను
కూకోర అన్నయ్యా కూడొండుతాను
కూటికి కాదప్ప కూతురి కొచ్చానూ
కూటికి కాదప్ప కూతురి కొచ్చాను
కూతూరు చిన్నాది కులమూగొప్పదీ
కూతూరు చిన్నాది కులమూగొప్పదీ
అల్లూడు పెద్దోడు వేపిగలోడూ
అల్లూడు పెద్దోడు వేపిగలోడూ
ఓలేమి యిత్తారు ఓ పెద్దలార
ఓలేమి యిత్తారు ఓ పెద్దలార
అరుగుమీదరవయ్యీ ఓలుముప్పయ్యీ
ఏపా చెట్టూకాడ నా బొమ్మరిల్లూ
కూకోర అన్నయ్యా కూడొండుతాను.

★

బండి తోలుతూ పాడే పాటలు

నిన్ను రమ్మన్నాది
నన్ను రమ్మన్నాది
యిద్దరినీ రమ్మనీ
నిద్దరో తోందో –
నిరా నిరా నిరబండి
గంగీ గళ్ళ పట్టెడక్క డిదే
గుండెలు తీసిన గుల్లా
నీ గుత్తి నిండా గాజులే
ఓఓటి దానికొప్పులోనే

గుప్పెడు యిరా
బాగా
భాగ్యవంతుల కుఱ్ఱోడా
ఆఆఆ దాని కళ్ళల్లోనే
కలవరేశలున్నాయిరా
నిన్ను రమ్మన్నాది
నన్ను రమ్మన్నాది
యిద్దరినీ రమ్మనీ
నిద్దరోతోందో
నిరా సిరా నిరబండి

పంపుపాట

సురతాడి మావొదిన
సూదూ లమ్మిందీ
సూదూలమ్మిన గింజ
గాదీ కట్టె
సువ్వీ - హా - సువ్వీ
వీపరాలు మావొదిన
విందట్టు కొస్తే
నల్లేరు నలుగెడుదు
కంద నీళ్ళోస్తూ
సువ్వీ - హో - సువ్వీ
పండినది వొదినా
వలపూలతో
మాగింది ఒదినా
మామిడి పండల్లె
సువ్వీ - హా - సువ్వీ.

ఓ చిన్నదానా

బండారు చినదానా
బంగారు జడలదానా
బంగారు జడలామీదా
ఓ. చిన్న దానా
మోజెన్నడు లేదే
ఓ చిన్నదానా

గుంటూరు చినదానా
గుండ్రాని కళ్లదాన
గుండ్రాని కళ్ల మీదా
మోజెన్నడు లేదే
ఓ చిన్నదానా
మోజెన్నడు లేదే
ఓ చిన్నదానా

నల్లా నల్లాని దానా
నాతీ నడకాలదానా
నాతీ నడకాలంమీదా
మోజెన్నడు లేదే
ఓ చిన్నదానా
మోజెన్నడు లేదే
ఓ చిన్నదానా.....

సిరిసిరి మువ్వ

బావల్లు వచ్చారు సిరిసిరి మువ్వ
భాగ్యాలు తెచ్చారు ,,
ల్లు దున్నారు ,,
మోటల్లు కొడారు
విత్తుల్లు జల్లారు
పచ్చగ చేలన్ని
పండీ వొరిగున్నాయి ,,
పంటల్లు కోశారు ,,
మూటల్లు కట్టారు ,,
బళ్ళకు ఎత్తేరు ,,
గలగల ఆ బళ్లు ,,
గడప ముందాగాయి ,,
ధాన్యాల మూటల్లు ,,
గాదూల నింపారు ,,
పంటాలా పండూగ ,,
భాగ్యాల పండూగ
పుట్టింటి పడుచులకు
పుట్టిందా పండూగ ,,
డూడూడూ బసవన్న
మనపల్లె కొస్తాడు
బావల్లు వచ్చారు
భాగ్యాలు తెచ్చారు

దంపుడుపాట

అరచేతిలో వడ్లేసి
మోక జేయి దంపు
ఏమన్న ఎరుగుమురా
ఎయ్యాసి తోటికోళ్ళ
తియ్యాసి పోటు
తోటికోళ్ళ పోటు
తోసియ్యా పోటు

బావగా రోస్తున్నారు
బాగయ్యా పోటు
రెండిళ్ళ సందూన
పందిమొగమోడు

పందిమొగమోడికీ
పంచల చాపెడితేను

ఇప్పుడు కట్టేడు
ఈదీన నడువాడు

చాకిరే వెయ్యాడు
సబ్బూ పెట్టాడు
పెళ్లాని కివ్వాడు
పెళ్లోను పెట్టాడు

ఐ పాట

మామిడి పూసిందిరోయ్
మామిడి పూసిందిరోయ్
మామిడి పూతామీద
మామిడి కాసిందిరోయ్...
మామిడి కాసిందిరోయ్
మామిడి కాసిందిరోయ్
మామిడి కాయామీద
చిలుకా వాలిందిరోయ్...
చిలుకా వాలిందిరోయ్
చిలుకా వాలిందిరోయ్
చిలుకా వాలిన పండు
తియ్యాగున్నా దిరోయ్

కారు పాట

కాంతమ్మో...
కారెళ్ళి పోతూంది ,,
కాంతమ్మ కడియాలు
కారుమీా దున్నాయి ,,
కాంతమ్మ చీరాలు
కారుమీా దున్నాయి ,,
కాంతమ్మ వస్తువులు
కారుమీా దున్నాయి ,,
కాంతమ్మ చూపులూ
కారుమీా దున్నాయి ,,

కాంతమ్మ మనసూ
కారునీ దున్నాది
కాంతమ్మ పట్టాలు
కాగునీ దున్నాయి
కాంతమ్మ ప్రాణాలు
కారునీ దున్నాయి

సా మో రు పా ట

రాయే రాయే భామానందనా
రమణీ ముద్దుల గుమ్మానందనా.
సామోరు సత్తైమరూడేను
సరివాదములు యేసుకొన్నారు
వేడికూ టేళాకి యారాలు తెస్తాను
సల్దికూ టేళాకు సవితీని తెస్తాను
చాల పొద్దూ లేదు సరివాదమేశారు
రాకయ్య రాకయ్య సామోరూ
పొద్దుచాలలేదయ్య సామోరూ
మా అన్నలొస్తారు సామోరూ
మమ్మల్ని తిడతారు సామోరూ
మిమ్మల్ని కొడతారు సామోరూ
రాకయ్య రాకయ్య సామోరూ
పొద్దుచాలా లేదయ్య సామోరూ
ఏడుగురు అన్నలు సామోరూ
వచ్చే వేళాయింది సామోరూ

యే ల పా ట

అకుచిన్నా అడివిలోనా
నాకుచిన్నా దండా దొరికే
దండవేసు కట్ల దండేగా –
ఓ కొంటెగాడా

దండసొగసూ చూడగావలెరా.
చిన్న చిన్నా పువులూ కోసీ
చిన్నదానీ కొప్పూ ముడిచీ
చల్ల నేలల నన్ను దలచేరా
ఓ కొంటెగాడా

కొప్పు సొగసూ చూడగావలెరా.
భద్రగిరి కోనాలోనా
చిత్రమయినా దండా దొరికే
చిత్రమయినా బొమ్మమీదానూ
ఓ కొంటెగాడా

చిలిపిమనసు చిందులాడేరా.
కానరానీ అడవిలోనా
విత్తు లేకా చెట్టూ పుట్టె
కొమ్మలేనీ చెట్టుమీదానూ
ఓ కొంటెగాడా
రెక్కలేనీ పక్షి పుట్టెరా.

ఆడగలవ
పిల్లవాడా. . . ,,

అయి లేలో
అయి లేలో
చిన్నదానా
సరసమంటే
చెవికోత
చిన్నదానా. . . ,,

సరపాలు
ఆడగలను
చిన్నదానా
సంతాకు
వస్తావ
చిన్నదానా. . . ,,

సరసా
కూకుంటాను
చిన్నదానా
సరసాలు
ఆడతాను
చిన్నదానా. . . ,,

పసి హృదయం

పువ్వులు
కోయాంగ వెళ్ళి
పూల కంచెలు అన్ని
తప్పించు కెళ్ళి
పాపలు వెళ్ళారు
పాలా బుగ్గలతో
పూవూలు తెచ్చారు
పూలా బుట్టలతో
పూలాతో దేముడిని
పూజించగాను
పూవూల దండాలు
గుచ్చారు వారు
పూజాకు దేముడిని
సిద్ధాపరచంగా
పసుపు, పాలాతోటి
శుద్ధి చేశారు
బాకాలు - తాళాలు
మేళవించంగ
పాపలు దేముడిని
పూజించినారు
దేముడిని చేతూల
తాకూంచు వారు
పలకరింపుల నన్నో
ఒలక పోశారు

నందూాన

ఏమిటో ముఖమింత
చేసుకున్నారు
ఫలమూాలు, బెల్లాలు
కదల నందూాన

పాపలా పలుకులకు
కులక నందూాన
ఎందుకో బొమ్మను
చూస్తూను వారు
ఏమిటో ? యోచనా
చేశారు వారు

దంపుపాట

బావయ్యొచ్చాడూ
కూరేమి లేదూ
కుళ్ళిపోయినా
గుమ్మడి కాయూ
బావాకు కూర ——

అన్నయ్యొచ్చాడూ
కూరేమి లేదూ
గుడ్డెట్టు కోడిపెట్ట
గుజ్జన్న కూర.

పూలపాట

బంతి పూచి
బంతి
బంతూలవలె - పూ
బంతి పూచింది

మల్లి పూచిందీ
మల్లి పూచిందీ
మాయింటమల్లె - పూ
గుత్తి పూచిందీ.

పూవూ నవ్విందీ
పూవూ నవ్విందీ
పూలకన్య సిగలో
పూవూ నవ్విందీ.

కన్నె మురిసిందీ
కన్నె మురిసిందీ
సిగలోన పూలుచూసి
కన్నె మురిసిందీ.

కో వే స పా ట

సరసపతిరా సాయమొచ్చి
అయిలేసా వో చేలిసా
అదిమానాకన్నా తల్లె
అయిలేసా వో చేలిసా
కన్న తల్లికే యిరుకెర
అయిలేసా వో చేలిసా
మొగంనిండరా కోపం తెచ్చి
అయిలేసా వో చేలిసా
జోరుచేసి రాపటండి బాబు
అయిలేసొ వో చేలిసా
పడుచువోళ్లురా మీరు
అయిలేసా వో చేలిసా
పట్టు తెగితేరా
అయిలేసా వో చేలిసా
కొత్త తాడూ వేశేద్దాము
అయిలేసా వో చేలిసా
అయిలేసా వో చేలిసా.

రోడ్డుబఠ పాట

ఓ యన్నలార
తమ్ములార
ఓ యందమైన
శూరులార
పట్టండీ
పట్టండీ జాన
ఓ పట్టనోడి
నోటి లోన
పచ్చిమిరప
పాలు పొయ్య
ఓ దిబ్బమీదా
దీప మెట్టి
దేముడా నీ
మొక్కబోతే
దయ్యమాయె
తరుమ బోయె
ఓ పలకండ్ర
పలకండ్ర జాన
ఓ మడత మేనీ
చిరుత కట్టి
చిరుత కట్టి
కంచుమ్రోగు
కనుము మ్రోగు

కట్టుగాదూ
మారు డన్న
జాన కొకటి
బార కొకటి
ఆ పట్టుండి
పట్టుండి జాన...

ని ర బ ం డి

నిర నిర నిరబండి
నిర నిర నిరబండి ...

బారకొమ్ములగేద
బాడవలో కొచ్చింది
నాగేద మాదొంగ
నాగూరె దొంగ ...

తాటాకు తలగుడ్డ
గోంగూర గోచిగుడ్డ
యీదిలో యిటికాము
ంబాతుంకు డిల్లే ...

యర్రయర్రని దాన
ఎత్తూ పిర్రల దాన
నీయున్న మాదొంగ
నాగూరె దొంగా ...

సువ్వి పాట

సువ్వి కస్తూరిరంగ
సువ్వి కావేటిరంగ
సువ్వి రాఘూభిరామ
సువ్వి లాలీ
సువ్వి సువ్వి...

తుమ్మకర్ర రోలుదోసి
తూముడొడ్లు వాయవేసి
దంచుదామా బియ్యం
దంచుదామా
ఆ సువ్వి ఆ సువ్వి...

ఒక్కవేలు చుక్క బొట్టు
అందరికీ చాలదమ్మ
దంచుదామా బియ్యం
చెలియలందరు
ఆ సువ్వి ... ఆ సువ్వి...

ఒకరి ఒకరి కొప్పులోన
గుప్పెడేసి మల్లెమొగ్గలు
మగువకాంత కొప్పులోన
మల్లె జాజులు
ఆ సువ్వి ఆ సువ్వి...

రోడ్డు బంటా పాట

అరిజెల్ల
బేలి మోత
నల్ల నేలల
దున్నా దలచేరా...

దేముడనేరా
మొక్క బోతే
దయ్యమాయీ
పట్టినాదిరా...

మానయంబా
గాలి మోతా
గాలి మోతా
దీపి మోతరా...

రేమిరన్నా
ఉసాను లేదు
రాగి డబ్బు
యీడూముంతరా

మిద్దె మీదా
మిరప చెట్టా
బొట్టు పెట్టి
గొమ్మా చూడరా...

నీలు లేవూ
పాలు లేవూ
రంగు చూసీ
కాయా కోయరా

కూకు
కుర్రగుంటా
మేతిరోదుర

గ ...

కంచమంత
గుడిసెలోనా
మానికంత
గోలు గోసీరా...

ఆరిజల్లి
బేరిమోత
నల్లనేలల
మున్నదేచారా..

పెం కొ్ల ని పా

ఓ రేడి కొయ్య
ఓడ మీదా
ఓ రేడి కొయ్యా
ఓడ మీదా...

మూడ చక్కని
చిన్నా దోచ్చి
ఉంగరాలా
చెయ్యా చూసి
ఉండదయ్యా

చిన్నా దయ్యా
ఓ కేడి కొయ్యా
ఓడా మీదా...

అన్నలారా
తమ్ముల్లారా
పలక నోడి
నోటిలోనా
పనికి మానీ
పాలూ పోయ్యా
చూడ చక్కని
చిన్న దయ్యా...
ఓ కేడి కొయ్యా
ఓడ మీదా...

ఓ అన్నలారా
శూరూలారా
పలికి నోళ్లా
నోటిలోనా
పనసదారా
పాలూ పోయ్యా
చూడ చక్కని
చిన్నా దయ్యా
ఓ కేడి కొయ్యా
ఓడమీదా...

వం పొద

మల్లెపొదనూ యింట
పెంచుకోవాలీ
మల్లెపూలూ సిగలో
ముడుచు కోవాలీ
మల్లె పొదమాటూన
మాటిచ్చినాను.

మల్లివస్తానని
చెయ్యేసినాను
మాట తప్పితే మల్లి
కోపగిస్తాది
మరచావులే మాట
నెక్కిరిస్తాది.

మల్లి పొదమాటూన
మాటలా మధ్య
మల్లివస్తాననీ
మాటిచ్చినాను.

మాటతప్పి నేను
మల్లిచేరకపోతే
మాటతప్పావనీ
మాటలంటది మల్లి.

మల్లి పొదమాటునా
మనసివ్వుకోని.
మనసులో ఊటూను
చుకున్నాము.

ఫ్లో ష్ట
లాటలాడాము
కలలలో యేటోను
కన్నాముమేము.

ఒ య్ం రా జ

రాచవారి చిన్న
ఒయ్ రాజ
రారా ముద్దూలగుమ్మా.

రెండూళ్ల మధ్యా!
యేసుగట్టి దున్నరా,
రాచవారి చిన్నవాడా
ఒయ్ రాజ
రారా ముద్దూలగుమ్మా.

అవునిత్తా నమ్ముకోరా
ఒయ్ రాజ
దూడనిత్తా నమ్ముకోరా
రాచవారి చిన్నవోడా
ఒయ్ రాజ
రారా ముద్దూలగుమ్మా.

ఏమే నీ పేరు ?

ఏవూరు భామా
ఏమే నీ పేరు ?
ఏవూరు భామా
ఏమే నీ పేరు ?

నీ పేరు చెప్పవే
నిలిచొక్కసారి
ఏవూరు భామా
ఏమే నీ పేరు ?

మావూరు లేలా
మా పల్లెలేలా
మావోరు యింటేను
మంచోరు కాదూ.

ఏవూరు భామా
ఏమే నీ పేరు ?

మీవోరు యినకుండ
నీకు మాట రాకుండ
చెవిలోన వొక మాట
చెప్పెళ్ళరాదా...

ఏవూరు భామా
ఏమే నీ పేరు ?

ఎగువా బందరు కోట
దిగువా బందరు కోట
అవతాల యివతాల
దండీ మావూరు... ॥ఏవూరు॥

తడికమ్మ పాట

కొత్త కూర తెచ్చాను
గోంగూర తెచ్చాను
వండమాని చెప్పవే
తడికమ్మా...

కొత్తకూర తెసేను
గోంగూర తెస్తేను
వండనాని చెప్పవే
తడికమ్మా...

తాటిపండు తెచ్చాను
బుజ్జిగుంజు తెచ్చాను
వండమాని చెప్పవే
తడికమ్మా...

తాటిపండు తెస్తేను
బుజ్జిగుంజు తెస్తేను
వండనాని చెప్పవే
తడికమ్మా...

కొత్త బియ్యం తెచ్చాను
కొత్త కుండ తెచ్చాను
వండమాని చెప్పవే
తడికమ్మా...

కొత్తబియ్యం తెస్తేను
కొత్త కుండ దెసేను

చెప్పవే
సై...

నులకమంచం తెచ్చాను
కంబలీ తెచ్చాను
వెయ్యమాని చెప్ప
తడికమ్మా...

నులక మంచం తెస్తేను
కంబాలీ తెస్తేను
రమ్మాని చెప్ప
తడికమ్మా...

చి న్న దా నా

నే రంగమెల్లి పోతానే
చిన్నదానా
నే రంగమెల్లి పోతానే
చిన్నదానా...
రంగమెల్లి పోతావ
చిన్నవాడా
నీవు రంగమెల్లి పోతావ
చిన్నవాడా !...
రంగమెల్లి పోతానే
చిన్నదానా
నే రంగంలో వుంటానే
చిన్నదానా...
నీవు రంగంలో వుంటేను
చిన్న

చిన్నవాడా...

నే, రంగంలో వుంటేను
చిన్నదానా
నా మనసంత నీ మీదె
చిన్నదానా...

నీవు లేని ఒక రోజు
చిన్నవాడా
నే గడపగ లేనయ్యా
చిన్నవాడా

నే రంగమెల్లి రంగైన
చిన్నదానా
రవ్వలు కొని సంపుతానె
చిన దానా...

నీ రవ్వాలు నాకొద్దు
చిన్నవాడా
నీతోటు వుంటాను
చిన్నవాడా...

రంగమంత రంకులదే
చిన్నదానా
రం   నిలయమే
చిన్నదాన ...

రంకూల రంగంలో
చిన్నవాడా,
మరి, నీవేల వుంటావు
చిన్నవాడా? ..

సా దు న్ను

సాలు దున్ను
సాలు దున్ను ఓ బావా
సాలాడి నేతకాదు ఓ బావా.
విత్తులయిన
జల్ల గలవ ,,
వీరత్వం
చూపించు ,,
మోహ్నాలైన
కట్ట గలవ ,,
నిమ్మళ్లు ,,
నిండుతాయి ,,
కోతలన్ని
వచ్చినాయి ,,
కోరినట్టి
రెకలియిః ,,
రాసుల్లు
పోశావ ,,
గాదుల్లు.
కట్టావ ,,
రాసులయిన
నింపావ ,,

,,

పాట

రేరే... రేక్కాయలూ
అరేరే రేక్కాయలూ
నువ్వావతల
నే నవతల
కాలవవతలా
కాలవవతల
కాజా బుడ్డి
ఒంగుతున్నాది
గుబాగుబా
లచ్చించారు
పొంగిపోతూంది
బటానీల
కోకమీద
కన్నేశాడే
సెనగపువ్వు
రయికమీద
చెయ్యేశాడూ
ఆడుకోమని
ఆర్మోనీ
పెట్టింపాడూ
నీరుకాయ
పంచోడా
సిక్కేందుకు
చెవిబొరక్క, లేనోడ
సోకేందుకురా ?.....

ఊతపదాలు

అన్నల్లు వచ్చారు
కూరేమి కూర
ఆ సువ్వి ఆ సువ్వి...
అలచంద పప్పు
అడవి కాకరకాయ
ఆ సువ్వి — ఆ సువ్వి ...
బావల్లు వచ్చారు
కూరేమి కూర
ఆ సువ్వి — ఆ సువ్వి ...
పాదుల్లో కొండల్లు
గోడ బల్లుల్లు
ఆ సువ్వి — ఆ సువ్వి ..

ఓ చిన్నదాను

రంగు రంగూలదానా
రంగైన చిన్నదానా
రంగాము పోయినేను
చిన్నదాన
రంగైన రయిక తెస్తా
చిన్నదానా

బంగారు మురుగువాడా
బుజ్జి మీసాలవాడా
రంగము నీవు పోతే
చిన్నవాడా
నాగతి ఏమిటంటా
చిన్నవాడా

పువ్వ్వాలా కుచ్చెదానా
రంగాము నీవువస్తే
చిన్నదానా
రంగము భంగమౌనే
చిన్నదానా ...

బంగారు మురుగువాడా
పనసా బుగ్గలవాడా
రంగైన నామీద
చిన్నవాడా
మనసేల లేదురా
చిన్నవాడా ...

సరి అయితే నాతో రాయె
సరస కూచుంటారాయె
రంగంలో సోకుగాను
చిన్నదాన
రంగల్లె వుండాలె
చిన్నదానా...

నీ పక్క నేనే వుంటే
మనమాట ఒకటే అయి
సోకూకు లోటు యేటి
చిన్నవాడా
సారసాలె – కాదువోయ్
చిన్నవాడా...

అ

ఎల్లోస్తావా బావ
ఎల్లోస్తావా...
ఎల్లోస్తావా బావ
ఎగిరొస్తావా?

ఏనాడు పిలిచీన
ఎందూకు పిలిచీన
ఎగిరొస్తానే పిల్ల
ఎల్లోస్తానే
ఎల్లోస్తానే పిల్ల
ఎగిరొస్తానే.

ఎల్లిపోతూ నీవు
యేటోటు సెప్పావు
ఎగిరొస్తావా బావ
తిరిగొస్తావా?
తిరిగొస్తావా బావ
ఎల్లొస్తావా?

అ - అంటె అడవులు
కో - అంటె కోనలు
దాటొస్తానే పిల్ల
ఎగిరొస్తానే
ఎగిరొస్తానే పిల్ల
ఎల్లోస్తానే.

అడవులు కోనలు
వరదాలు - పరదాలు
దాటొస్తావా బావ
ఎగిరొస్తావా?
ఎగిరొస్తావా బావ
ఎల్లోస్తావా?

గం గా వాదం

శివ శివ ణు
శివ శరణు చాలా
శివ శరణు మాపాలి
శివుడికీ శరణు:

హరి శరణు — హరి శరణు
హరి శరణు చాలా
హరి శరణు మాపాలి
అచ్యుతులకు శరణు.
గురు శరణు — గురు శరణు
గురు శరణు చాలా
గురు శరణు మాపాలి
గురువులకు శరణు.

వెండికొండల మీద
పెద్ద మహాదేవి
ప్రేమతో తన కొడుకు
పెండ్లాన్ని పొగడె
హిమవంతు మాయింట.
కన్యా ఉన్నాదా ?
ఇస్తే మా శంభునికి
యివ్వమని అడిగె
తల్లి తండ్రీ లేని
తగని కాపురం
అత్త మామా లేని
అతను ఒంటరిగాడు
మాయలా శంభుడికి
మేమియ్య మనిరి

ద్వా॰

ంట

చతురాలు వాకిటా
దానిమ్మ పూచే
మానవతి గోరింట
మల్లె పూచింది
ఎక్కేను గౌరమ్మ
వెన్నంటుకుండ
వంచెను ఆ కొమ్మ
వసిలాపకుండ
కోసెను ఆ పూలు
గోరంటుకుండ
తలముడిచి నా పూలు
పళ్ళాల బోసి
పంపెను పదివేలు
గంగ మేడలకు.
వాడుపువ్వులు పంపింది
వని తెవ్వరమ్మ!
వాడుపువ్వులు పంపింది
వనిత గౌరమ్మ.
చాలవని గంగమ్మ
సరికొల్లలాడె.
సరిగాను పంచుటకు
సరిదాన వాటె?
సరిదాన్ని కాకుంటె
శివుడేల దెచ్చు!
శివుడేల తెచ్చునూ
జగమేల మెచ్చు!

శివునికి చిన్నాలె
నీకు చెల్లెలను
ట్టరా నా సవతి
పళ్ళన్ని రాల.
అక్కరో నీ హస్తమున
కొట్టిన్న పళ్లు
కూర్చుండి యేరిస్తు
గుళ్ళుపుదిగలను.
నిలచుండి యేరిస్తు
నిలువు గాదెలను
ఒడిగట్టి యేరి స
ఒకటి లేకుండ
చిన్నలకి పెద్దలకి
నువ్వు పంచిపెట్టు
అంతకంటె చిన్నలకు
అక్కరో నేను.
సరిగాను పంచుటకు
సరిదాన వాటె ?
సరిదాన్ని గాకుంటె
శివుడేల దెచ్చు ?
శివుడేల దెచ్చునూ
జగమేల మెచ్చు
శివునకు చిన్నాలె
నీకు చెల్లెలను.
అంతటా గౌరమ్మ
వాకటా నుండె
కానబడకా దాగె
గంగమ్మ తాను.

వీరన్నను పిలిచి
అయిదు దినములనుంచి
స్నానంబు లేదు
ఆరు దినములనుంచి
శివపూజ లేదు
శివపూజ నేనైన
చేసుకో లేదు
ఉదకముల జాడలూ
చూచుమీ కొడుకా.
ఇటు వెళ్ళి వీరన్న
ఈ కొలను చూసె
ఈ కొలను ఉదకములు
దాచింది గంగ.
అటు వెళ్ళి గంగన్న
ఆ కొలను చూచె.
ఆ కొలను ఉదకంబు
దాచింది గంగ.
ఇరుగు వారిళ్ళకూ
పోయిరా కొడకా.
పొరుగు వారిండ్లకూ
పోయిరా, కొడకా.
ఇరుగు వారిళ్లలో
యినైన లేవు
పొరుగు వారిళ్లలో
బొట్టైదూ లేవు.
గానువారిళ్లకూ
పోయిరా కొడకా

నేతి పాలా, గారి
శివపూజ చేసె.
పక పక నవ్వెనా
గంగ తా నప్పుడు
ఈగలను దోమలను
విడిచెనే గంగ
కండ చీమల మ్రాను
కదిపెనో గంగ.
ఈగల్ని దోమల్ని
నే విడువజాల
కండ చీమల మ్రాను
చెండుచున్నాది
పంచగిరులామీద
మీ తండ్రి శివుడు
పంచగిరులాదాక
పోయిరాకొడకా.

పోయి నే శివుడుతో
యేమా నెదమ్మె ?

దయబుట్టి జెప్పరా.
నీ తండ్రితోను.

పుట్టించ గిట్టించ
బ్రహ్మకర్త నేను
అందరిని రక్షించ
విష్ణు కర్త నేను
ఆయుస్సుపోయ్యా
తాను కర్త నేను
అయినో తనాలిమ్యా

కావలసిన గంగని
ఏ నేను
గంగని
బ్రతిమలాడమను.
ఏ వేళ గంగతో
ఎదురు వేళా మా
ప్రాయాలు మీయమ్మని
పోకుమని చెప్పు.

అనుచు శివుడప్పుడూ
అచ్చోటకు వచ్చె
వచ్చిన శివ ప్రభుని
చూసి గౌరమ్మ.

వింటివా జంగమా
ఇంతి మాటల్లు
ఎటునుండి వచ్చింది
ఇంతి ఈ యిల్లు?
... నన్నా యేలు
గౌరినన్నా యేలు
లోంగుండ లేనయ్యా.
గంగతో నేను
తట్టిలో కాపరం
బుట్టి కొచ్చేను
ఇట్టాటి సవతితో
నే నేగలేను.

రాళ్ళ దొర్లిందానా
రాణా ఖుందాకే ?
రోయ్యా లమ్మిందానా
రోస మెందాకే !
తండ్రి మాటినకుండ
తల్లి పోతావు
మొగుడింట నుంటానా
మోసగిస్తావు
ఉండటానికి యిల్లు
ఉండెనే నీకు ?
బండలే నిలవక
పగిలిపోతాయి
తల్లి లచ్చిమంచు
తలబికుసు నీకు
తలి బిడ్డా వరస
తప్పింది నీకు
కాళ్ళ బుట్టిందానా
కాళ్ళ దోస్లేవు
యిల్లాలి కాపరం
యెలిగించ లేవు
పిచ్చోడు జంగమే
తెచ్చు కున్నాడు
చిచ్చెట్టె కాపరం
రచ్చ కీడ్చేవు
నా స
యెల్లిపోవేమే
ఇల్లాలి కాపరం
యెలిగించ

వింటివా జంగమా
యింతి మాటల్లు
ఎటునుండి వచ్చింది
యింతి ఈ యిల్లు.

గౌరమ్మ మాటలు విన్న
గంగమ్మ తల్లి . . .
వింటివా సాంబయ్యా
యింతిమాటల్లు
ఈ సవితితో నేను
యేగలేనయ్యా
కొండలో నుండేటి
కోయదొరసాని
నెండిలో కొచ్చింది
వెలిగిపోతుంది
నిప్పుకన్నుండియు
నిలుచుంటివేమి
కన్ను తెరవారాద
కాల్చెయ్యరాద
తల్లి మాటవినకుండ
తపసు చేసేన
తలి వరసిందులో
తప్పింది ఎవరు ?
తలపైన నన్నుంచి
తరుణిరో నీవు
పరసాల నాడేవు
సగదేహ మిచ్చి.
త్తికొచ్చి కళ్ళు
మొత్తుకుంటుంది

పత్తెనాన్న పెన్నిన
అత్త నా సవితి
కోయ నా సవితికో
కులుకులా వేల
రావయ్యా సాంబయ్యా
రావయ్యా నీవు
రతనాలు నా తండ్రి
రాసి పోస్తాడు
ఏమి తక్కువ నీకు
ఈ బూడిదేల
ఒల్లమాలిన దాని
వల్ల కాదుంచి
రావయ్యా పోదాము
రతనాల దీవి
చిచ్చురికి నా సవితి
సచ్చిపోతేను
తెచ్చుకున్నా విప్పకు
ముచ్చులా దీన్ని
నా బలము తెలియదే
నా సవితి నీకు
కోప మొచ్చిందంటె
కొండ లాగవుతె
వెండి కొండయ్యేను
కొండేన
ఏటిలో కలిపేను
నీట ముంచేను
అలిగి నే పోతినా
నిల్వావే సవితి

అగుపించనే
గంగమ్మ అపుడు.
నిద్ర లేకపుడు
గౌరమ్మ తల్లి
చేరి కొడుకుతో చెప్పె
మరి బాధతోడు
నీచుదానింటికి
పోయిరా కొడుకా
పల్లె దానింటికి
పోయిరా కొడుకా

పోయి గంగమ్మతో
ఏమనే దమ్మా?

దయపుట్ట చెప్పరా
గంగమ్మతోను.

చేకత్తి కైజారు
చేత బుచ్చుకుని,
బల్లెమూ, శూలమూ
వల్లె తాడొకటి
రాక్షసుల మర్దించ
రంప మొకచేత
కొమరుండు ఆ వీర
భద్రుడే కదిలే.
గుజ్జు మామిడి దాటి

గుమ్మంద దాటి
పసుపోన్న పూసినా
డేరాలు దాటి
వెళ్లైను వీరన్న
గంగతావులకు
క్షీరాబ్ధి మా యింట
శివశరణు మీకు
లక్ష్మై వర్ధిల్లు
కొనుము వీరన్న
ఎన్నడు నాజాడ
ఎరగవుర నీవు
ఏం పనికి వస్తివి
నీవు వీరన్నా ?

మాయమ్మ రమ్మంది
పోదాము రానె

మీయమ్మ ఎక్కువేమి
నా తక్కువేమి ?
ఎవ్వారి పనివుంటె
వారె వత్తారు
సాతాలదాన్నిపుడు
చావగొట్టింతు
యమబాధలు దాన్ని
పెట్టింతు దాన్ని
యమధర్మరాజుకే
అప్పగించొస్తా
పోవోయి వీరన్న
పొంకాలు మాని.

గంగ యింటినుంచి
వీరన్న అప్పుడు
చేరెనూ వీరన్న
తల్లి మేడలకు
షంపతానిళ్ళకూ
పంపితివి అమ్మా
అనరాని మాటలూ
ఆడింది గంగ.

కొడుకు మాటలు విన్న
గౌరమ్మ అంత
నీచుదానింటికే
పోయి వద్దాము.
పల్లె దానింటికే
పోయివద్దాము

గౌరమ్మ రాకను
గంగమ్మ చూసి
ఎండు చేపలు తెచ్చి
వాకిళ్ళ పరచె
పచ్చి చేపలు తెచ్చి
పందిళ్ళ పరచె
కప్పుకడిగిన నీళ్ళు
కళ్లాపు జల్లె
నీచుదానింటికీ
వలొస్తి వక్కా ?

నీచుదానవు గావు
నా చెల్లెలావు.

వళ్ళా !

శ్రీ

శైలాన

మ్మలు

౹కి

జాడలూ

నువ్వు పెట్టుకొను ౹లూ

ఉదకముల ౹లూ
నెరుగ

నా కొడుకు
నీ కిస్తు గంగా
నీకొడుకు
నా కొడుకుకాద?
నా కోడలు భద్రకాళిని
నీకిస్తు గంగా.
ఉదకముల జాడ౹లూ
నే నెరుగ
నీ కోడలు భద్రకాళి
కోడలు కాద
నాయొక్క క్ష
నీ కిస్తు గంగ.
ఉదకముల ౹లూ
చెప్పుమీా గంగా.
ఆడిన మాటలకు

ఈ సూర్యచంద్రులూ
సాక్షులున్నారు.
మద్దులు మార్రెళ్ళు
సాక్షులున్నారు
సరసముప్పయి కోట్ల
దేవతలు సాక్షులున్నారు
పుట్టెను ఒక మహిమ
భూమిలోపలను.
పట్టెను ఒక మేఘం
పర్వతంగాను.
కురిసెను ఆ వాన
కొండలా పొడుగు
విభూతి గుండములు
వీధులకు పారె.
మల్లెయ్య గుండాలు
మడుగులై పారె.
గంగలో గౌరమ్మ
స్నానంబు చేసె.
గంగమ్మ రాకుండ
గడియ వేసుకునే
గెల్చితివి గౌరక్క
కల్లలాడితివె
సూర్యులూ, చంద్రులూ
సాక్షులేమయిరి!
మద్దులూ, మార్రెళ్ళు
సాక్షులేమయిరి!
దేవతలు అందరు
సాక్షులేమయిరి!

ఇద్దారి వాదంబు
ఈడేర్పలేక
సిరసుపైనా గంగ
దేవినుంచుకొని.
తొడలపై పార్వతి
దేవినుంచుకుని
కదిలెనే శివుడు తన
కళ్యాణి గిరికి
గంగమ్మ గౌరమ్మ
వాదంబు వింటె
విన్నవారికి యిచ్చు
విష్ణులోకంబు
కైలాస మిచ్చునూ
గంగాధరుండు.

ప్రశ్నలు

నల్ల నల్లానీ దానా
నల్లనీ కోకాలా దానా
ఎందుబోయిా నావు
చెప్పావే

నీ వెందుబోయిానావు
చెప్పావే

చిలపీచూపులూ చూస్తూ
చెంగున గంతులూ వేస్తు
ఎందు బోయినావు
చెప్పావే

నీ వెందూబోయిా నావు
చెప్పావే.

పిల్లానీవూ నన్నూ విడిచీ
పరుగులూ, గంతూలూ వేసే
ఎందుబోయిా నావు
చెప్పా:

నీ వెందుబోయిా నావు
చె:

రోడ్డు రోలరు పాట

ఓయల్లారే బేలియల్లి
లాగండి లాగండి బాబు
యల్లారే బేలియల్ల
రోలా కాదు బరువూ రోల
లాగనోడి బుద్ధీ కాదు ,,
లాగి నోడే దేముడయ్యా ,,
కదలదూ కదలందీ జాన
రోల కాదూ చిన్నదయ్యా ,,
మారెడూ జానెడూ లేదు ,,
సిగ్గులేదూ దుక్క జనము ,,
రోసమూ మీసమూ లేదు ,,

ఓ యల్లారే బేలియల్ల
ఓ యల్లారే బేలియల్ల

ఓ పిల్లా...

అద్ద రాతిరి కాడ
అరుగు మీదుంటేను
అడుగు లేతా వేటి
చిన్నోడా
బెదురు లేదా నీకు
బుల్లోడా...

ఈయేల యీచోట
ఇంతరాతిరి కాడ
ఏటి చేతుండావే
ఓ పిల్లా
సోకుగా నుండావె
ఓ పిల్లా...

ఇంత రాతిరి యేల
ఈడ నీకేటి పని
ఎగురుతుండావు లే
బుల్లోడా
పనియేటూ సెప్పెళ్ళు
పిల్లోడా...

చల్లన్ని వెన్నెలా
చక్కగా వున్నది
చూడ చక్కగ నాతో
ఓ పిల్లా
చేరవస్తావోలె
ఓ పిల్లా...

చల్లన్ని మాటలూ
చక్కగా సెప్పావు
దూరాన నావోడు
బుల్లోడా
తొందరగ వస్తాడు
పిల్లోడా...

అయితే నే పోతుండ
అసలు మా కేటంట
అదురు లేకను చెప్పు
ఓ పిల్లా
అదురుగా వుండాది
ఓ పిల్లా...

చుక్కాని యేలకీ
చల్లమ్మ వస్తాను
చల్లంగ పొమ్మురా
పిల్లోడా
సరసోళ్ళు చూస్తారు
బుల్లోడా...

చుక్కల చొక్కా

చక్కాని పిల్లా వాడా
చుక్కాల చొక్కావాడా
చల్లమ్మ నాతో వస్తే
ఓ పిల్లా వాడా
చక్కాగ ఉంటాదిరోయ్
ఓ పిల్లా వాడా...

నీలాల కళ్ళదానా
నీలాపు చీరదానా
నిక్కంగ నాతోవుంటే
నీకేమి లోటే...
ఓ చిన్నాదానా
నీకేమి లోటే...
ఓ చిన్న దానా...

చల్లమ్మ నెడుతూ వుంటే
చుక్కాల చొక్కాయేసి
చల్లగ నీతో రానే
ఓ చిన్నదానా
సరసాలు ఆడా రానే
ఓ చిన్నదానా...

చుక్కలచొక్కా వాడా
చుంచు మీసాలవాడా
దాకులంట రాకురోయ్
ఓ చిన్నవాడా
నా యన్న చూస్తాడు
ఓ చిన్న వాడా...

తెరచాపపాట

హైలేస ఓ బేలిసా...

అయినేలో మనవాడూ ,,
దండా మోడే పాదాలు ,,
ఆ ఒక్కా మనవాడూ ,,
అనేలో మనవాడూ ,,
దానీ వాలీ లాలీరో ,,
కోరంగి మొండే మనవాడూ ,,
మానాయంబా కిన్నెరమోత ,,
కొండా మీదారా ఒక
కోడి పిట్టా కూసెరా ,,
రంగంలోనా మానాయంబా
వాలీకెంగో సంతోషం ,,

హైలేసా వో బేలిసా.....

ఉయ్యాలా

ఓయి బామలాల
ఉయ్యాలా
బామలందూనా ఉయ్యాలా
రాజమా రాజు ,,
పట్టపురాజు ,,
పట్టపూ రాజుకే ,,
ఏడ్గూరు కొడుకులు ,,
ఆర్గూరు కొడుకులకు ,,
కళ్యాణ మయినాది ,,
కడసారపు కొడుక్కు ,,
కళ్యాణమవలేదు ,,
కంది ముఖమూతో ,,
కచేరి కెల్తున్నాడు ,,
కచేరి పెద్దలూ ,,
ఆడేటి మాటలూ ,,
ఛి...ఛి...ఛి...ర జా ,,
సిగ్గే లేదా ,,
పెద్దవాడు రాజు ,,
పెళ్ళే లేదా ఓయి ,,

మొగ్గలేసిన మామ.
పాత నులకలచేత
నేత నడుముల మామ.
ఈదంట మెలుతుంటె
ఈల వేసిన మామ.

పిడోోలు

మాయమ్మ లక్ష్మిందేవి
పోయి రావమ్మా. . .
పోయి నీ అత్తింటు
బుద్ధి గలిగుండు
ఎవ్వరే మాడిన
ఎదురాడకమ్మ

మః
మాట లెన్నన్నాను

మాటాడకమ్మా
పలుమారు మామీద
ప్రేమఉంచకుమా
ఆకలున్నాగాని
అని అడగబోకు
మాటాకీ పదపోరు
నాటకు దతను
అతని కాదనీ పూలు
ముడవ బోకమ్మా...

బొమ్మరిల్లున్నాయి
బొమ్మలున్నాయి
నేనూ ఆడేటి
సాలా లున్నాయి
నామారుగా మీరు
ఆడుకోరమ్మా
పోయి నా అత్తింటికి
పోయీ వస్తాను
దీయుంచు అన్నల్లు
దీయుంచు అక్కా

మాయమ్మ లక్షిందేవి
పోయిరావమ్మా...

/ATANTRA ART PRINTERS,
VIJAYAWADA-2.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]